# గృహహింస

## నిరోధక చట్టం

# 2005



My Choices

**జుడిషియల్ మెజిస్ట్రేట్**

**రక్షణ అధికారి**

**పోలీసు**

ఆరోగ్య సేవలు


కుటుంబానికి సలహాలు ఇచ్చే సేవలు


న్యాయబద్ధమైన మద్దతు

తాత్కాలికంగా ఆశ్రయ మిచ్చు గృహాలు


పిల్లలకు ఆశ్రయ మిచ్చు సేవలు

## గృహహింస నిరోధక చట్టం 2005
## ఎవరికి రక్షణ కలిగిస్తుంది?





భార్య




తల్లి



గృహసంబంధాలను
పంచుకొనే ఏ స్త్రీ ఐనా అంటే

ఈ చట్టం స్త్రీలకు రక్షణ కలిగించి గృహహింసల నుండి విముక్తి కలిగిస్తుంది.



కూతురు



వివాహం వెలుపల
కలిసి జీవించే స్త్రీలు



సోదరి

'గృహసంబంధాలు' అనే న్యాయపరమైన నిర్వచనం ఎంతో విస్తృతమైనది, చిత్రాలలో చూపబడినవి కొన్ని ఉదాహరణలు మాత్రమే

# గృహహింస అంటే ఏమిటి?




## శారీరక వేధింపు

ఉదాహరణకు కొట్టడం, చెంప మీద కొట్టడం, బాదడం, కొరకడం, తన్నడం, పిడికిలితో గుద్దడం, నెట్టడం, బలంతో గెంటడం లేదా శారీరకంగా నొప్పిని కలిగించడం లేదా మరొక విధంగా గాయం కలిగించడం.

## లైంగిక వేధింపు

ఉదాహరణకు బలవంతంగా లైంగిక సంభోగం; బిడ్డమీద లైంగిక దాడులు; అశ్లీలమైన విషయాలను చూడమని బలవంతం చేయడం; స్త్రీ గౌరవాన్ని కించపరిచే, అవమానపరచే లేదా హద్దుమీరిన ఏదైనా లైంగిక కార్యం లేదా ఏదైనా ఇష్టమైన లైంగిక ప్రవర్తన.




**ఈ న్యాయ చట్టం సన్నిహితం, రక్తసంబంధం లేదా చట్టపరంగా సంబంధం ఉన్న వ్యక్తుల నుంచి హింసాత్మక చర్యలనుంచి స్త్రీలకు రక్షణ కలిగిస్తుంది.**

## ఆర్థిక వేధింపు



ఉదాహరణకు మనోవర్తికి, ఆహారానికి, బట్టలకు, మందులకు మొదలైన వాటికి డబ్బును ఏర్పాటు చేయకపోవడం; ఉద్యోగం చేయకుండా నిరోధించడం; సంపాదనను తీసుకొనిపోవడం; ఇంటినుంచి బయటకు వెళ్ళగొట్టడం; ఇంటిలోని ఏ భాగాన్ని కాని లేదా గృహసంబంధ వస్తువులుకాని ఉపయోగించకుండా అడ్డుకోవడం; ఒకవేళ అద్దె ఇంటిలో ఉంటే అద్దె కట్టకపోవడం


## ఉద్వేగపూరిత వేధింపు




ఉదాహరణకు శీలం లేదా ప్రవర్తనమీద ఆరోపణలు; బిడ్డ లేదా మగబిడ్డ కలగలేదని అవమానపరచడం; వరకట్నం తీసుకరాలేదని వేధించడం; విద్య, ఉద్యోగం మరియు కదిలిక లేకుండా నిరోధించడం; మనుష్యులతో కలపనివ్వకపోవడం; బలవంతపు వివాహం; ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం; ఏదో ఒక ఉద్రేకపూరిత లేదా మాటలతో దూషించడం

**స్త్రీల గౌరవం మరియు ప్రధానమైన మానవ హక్కులను ఉల్లంఘించే ఎటువంటి ప్రవర్తన ఐన అది హింసాత్మకం, స్త్రీలపై పురుషులు నిత్యం గృహహింస వేధింపులకు పాల్పడుతుంటారు.**

## గృహహింస నిరోధక చట్టం మహిళలకు ఏవిధమైన రక్షణ అందిస్తుంది?




ఈ చట్టం ఒకే విధమైన బాధలతో ఉన్న స్త్రీలందరికి తక్షణమే సహాయం అందించడానికి మార్గాలను అన్వేషిస్తుంది.



## ఫిర్యాదు

గృహహింస బాధిత స్త్రీలు రక్షణ కల్పించే అధికారి సహాయంతో ఫిర్యాదును దాఖలు చేయవచ్చును.
అదే విధంగా ఆమె తన ఫిర్యాదును నేరుగా జుడిషియల్ మెజిస్ట్రేట్‌కి కూడా దాఖలు చేసుకొనవచ్చును.
రక్షణ కల్పించే అధికారిని మెయిల్ లేదా ఫోను ద్వారా కూడా సంప్రదించవచ్చు. ఆమె తన ఫిర్యాదును దాఖలు చేయడానికి పోలీసు, ఎన్.జి.ఒ లేదా ఇరుపొరుగు వారి సహాయం కూడా పొందవచ్చును.

## న్యాయవిచారణ ఉత్తరువులు

జుడిషియల్ మెజిస్ట్రేట్ ఫిర్యాదును స్వీకరించిన తరువాత రక్షణ కల్పించే అధికారిని సహాయం మరియు కావలసిన విధంగా తోడ్పాటు మరియు తగాదాను తగిన విధంగా తీర్మానించవలసిందిగా కోరుతూ ఉత్తరువులు జారి చేయును. ఈ ఉత్తరువులు ప్రతివాదిని న్యాయస్థానంలో హాజరు కావలసినదిగా కోరుతూ జారీ కూడా చేయవచ్చును.


## రక్షణ


రక్షణ కల్పించే అధికారి తగాదా తీర్మానించేవరకు బాధపడుతున్న స్త్రీకి అవసరమైన రక్షణ మరియు సహాయం చేకూరేలా చూస్తాడు. తగాదా జరుగుచున్న సమయంలో రక్షణ కల్పించేఅధికారి సేవలు అందించేవారిని లేదా పోలీసులను పిలిపించవచ్చును.

**మీ ప్రాంతంలోని బాధ్యతగల రక్షణ కల్పించే అధికారి మరియు జుడిషియల్ మెజిస్ట్రేట్ పేర్లను కనుగొనండి. మీ వర్గానికి చెందిన సమూహం/పిఆర్ఐ వద్ద క్రమబద్ధంగా సమాచారం సరిగా ఉండేలా చూసుకోండి.**

# గృహహింస నిరోధక చట్టం 2005 మహిళలకు ఏ విధమైన రక్షణ అందిస్తుంది?







**ఈ చట్టం గృహహింసకు గురౌతున్న స్త్రీలకు అత్యవసర సహాయం మరియు పరిపూర్ణమైన మద్దతు సమకూర్చుతుంది.**













**విధిలో ఉన్న రక్షణ అధికారి తక్షణమే సహాయం అందించేలా చేయవచ్చు, గృహ వేధింపులు తిరిగి సంభవించకుండా నిరోధించడానికి పటిష్టమైన ప్రణాళికను కూడా కలిగివుండవచ్చు.**

My Choices